

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 28 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 7

# సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన

♦ ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27, ప్రజా జ్యోతి : సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన సాధ్యమవుతుందని సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. గురువారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పిళ్లను ఆయన పరిశీలించారు అనంతరం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గ నిర్వహించిన ఆర్టీఐ సమీక్షా సమావేశంలో సమాచార హక్కు చట్టం అమలు, పెండింగ్ కేసుల పరిశీలన, పౌర సమాచార అధికారుల పనితీరుపై ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

మిగతా 2 లో...



## గ్రామపంచాయతీ ఎన్నికల్లో....
# కాంగ్రెస్ విజయమే లక్ష్యం

♦ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పెంచాలి
♦ సంఘటిత శక్తిగా ముందుకు సాగాలి
♦ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) దమ్మపేట మండలం, గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మండలవ్యాప్తంగా పార్టీ శక్తి, గ్రామాల రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలు, ఎన్నికల వ్యూహాలు వంటి పలు అంశాలు విస్తృతంగా చర్చించబడ్డాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలోని 102 గ్రామపంచాయతీలలో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా కార్యాచరణ అవసరమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సమావేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన–మహిళా విభాగాల నాయకులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జారె గ్రామస్థాయిలో

మిగతా 2 లో...



# ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలి

♦ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరువవుతోంది... ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట, నవంబర్ 27, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి, సంక్షేమం వారికి చేరువవుతున్న తీరును ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు వివరించాలని, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని వినాయకపురం గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాపాలన ప్రజలకు చేరువైందని, బడుగు బలహీనవర్గాల ప్రజలకు అనేక ప్రయోజనాలను అందేలా చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు గెలిస్తే ప్రజలకు అభివృద్ధి మరింత వేగవంతమతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, సొసైటీ ఛైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మొగాళ్లపు చెన్నకేశవరావు, జూష్ట సత్యనారాయణ చౌదరి, జూపల్లి ప్రమోద్,వేముల భారతి, మిండా హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.




# బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం..

♦ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27, ప్రజాజ్యోతి : జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు , స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారం జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార

మిగతా 2 లో...

# ఎన్నికల భద్రత పటిష్టం...
# ఇల్లందు డిఎస్పీ చంద్రబాను బూత్ కేంద్రాల తనిఖీ



ఆళ్ళపల్లి. నవంబర్27. ప్రజాజ్యోతి: జరగబోయే శాసనసభ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను, భద్రతా వాతావరణాన్ని స్వయంగా పరిశీలించేందుకు ఇల్లందు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పీ) చంద్రబాబు గురువారం ఆళ్ళపల్లి మండలం లో విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా, అత్యంత సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చూడటమే లక్ష్యంగా ఆయన ఈ తనిఖీలు చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా, డిఎస్పీ చంద్రబాను మండలాల్లోని పలు కీలక బూత్ కేంద్రాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన భద్రతా ప్రణాళికలను, రూట్ మ్యాప్ ల ప్రతి కేంద్రం లోనూ భద్రతా ప్రమాణాలు పటిష్టంగా, నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి డిఎస్పీ చంద్రబాను పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక స్టేషన్ ఎస్ ఐ సోమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన

(మొదటి పేజీ తరువాయి... )

సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, వివిధ శాఖల పౌర సమాచార అధికారులు పాల్గొనగా కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ "సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి శక్తినిచ్చే కీలక సాధనం అని, ఈ చట్టం ద్వారా మాత్రమే ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన సాధ్యమవుతాయి అన్నారు. అవినీతిని నిర్మూలించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యం. అందువల్ల ప్రతి అధికారి చట్టంలోని నిబంధనలపై సంపూర్ణ అవగాహనతో పని చేయాలి అని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులన్నింటిని వేగంగా పరిష్కరించేందుకు జిల్లాల వారీగా పర్యటన చేపట్టుతున్నామని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న కేసులపై పూర్తి వివరాలు సేకరించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీఐ చట్టం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో అధికారులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పౌర సమాచార అధికారులు తమ శాఖల పరిధిలో ఉన్న కేసుల స్థితిపై వివరాలు కమిషనర్ కు వివరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో సమాచారం అందించాలని అన్నారు. ప్రతి శాఖ అధికారులు తమ శాఖ పరిధిలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు వివరాలతో కూడిన రిజిస్టర్ లో పొందుపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు 82 సర్పంచ్ నామినేషన్లు దాఖలు

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది, ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మొదటి విడత లో 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి ,ఈ నేపథ్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా సర్పంచ్ అభ్యర్థులుగా 82 మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు, 1,436 వార్డులకు 87 మంది నామినేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## భద్రాచలం గ్రామపంచాయతీ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి

- **ప్రజాస్వామ్య పరిరక్షణకై భద్రాచలానికి చెందిన సామాజికవేత్త పూనెం ప్రదీప్ కుమార్ : పిలుపు**



**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి )** రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలై, వివిధ రాజకీయ పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతూ, అభ్యర్థులను సిద్ధం చేసి చక చకా నామినేషన్లు దాఖలు చేస్తున్న తరుణంలో భద్రాచలానికి చెందిన సామాజికవేత్త పూనెం ప్రదీప్ కుమార్ తనదైన తరహాలో ఓటర్లను జాగృతం చేసేందుకు ముందుకు కదిలారు. అనేక రకాలుగా నష్టపోయిన భద్రాచలం పట్టణం నేడు మరోసారి పైరవీకారుల చేతుల్లో, రాజకీయ నాయకుల కబంధ హస్తాలలో నలిగిపోయేందుకు ఓటర్లు అవకాశం ఇవ్వవద్దని మనవి చేస్తున్నానన్నారు భద్రాచలానికి చెందిన సామాజికవేత్త పూనెం ప్రదీప్ కుమార్.. పని చేసే వ్యక్తి సర్పంచ్ కావాలో, పైరవీకారులు సర్పంచ్ అవ్వాలో ఒకసారి మీరే ఆలోచించుకోండి అంటూ భద్రాద్రి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో పవిత్రమైనదని, హిందువులకు భగవద్గీత, క్రైస్తవులకు బైబిల్, ముస్లింలకు ఖురాన్ ఎంత పవిత్రమైనదో భారతదేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు కూడా అంతే పవిత్రమైనదని అభిప్రాయపడ్డారు.. దయచేసి ఓటును నోటుకు అమ్మకోవద్దని .. మన ప్రాంత, మన పిల్లల భవిష్యత్తును నోట్ల కోసం బలి చేయకండని ఓటర్లకు సూచనలు ఇచ్చారు.. ఓటు ఎంత విలువైనదో మనం ఎన్నుకునే నాయకుడు కూడా అంతే విలువలు పాటించేవాడుగా ఉండాలన్నారు. అది ఎవరైనా సరే_ _ _ అభివృద్ధి చేసే వ్యక్తికే ఓటు వేయాలని అన్నారు .. మంచి వ్యక్తులను, ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకులను ఈ పంచాయతీ ఎన్నికలలో ఎన్నుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలి అంటూ ప్రదీప్ కుమార్ అభ్యర్థించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి... )

పార్టీ బలోపేతానికి అవసరమైన పలు ముఖ్యాంశాలను స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకుడు ఓటరును ప్రత్యక్షంగా కలుసుకోవడం, ఇంటిం టా ప్రచారం నిర్వహించడం, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను స్పష్టంగా ప్రజలకు వివరించాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. "ప్రతి ఓటరికి చేరేలా మన మాట, మన పని ఉండాలి. ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న కట్టుబాటు ఇవి అన్ని ప్రజలకు స్పష్టంగా తెలియాలి," అని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు. గ్రామాల్లో రాజకీయ పరమైన చిన్న చిన్న విభేదాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా, అవి పెద్ద సమస్యలుగా మారకముందే సమిష్టిగా పరిష్కరించాలన్నారు. అభ్యర్థుల ఎంపికలో నుండి పోలింగ్ రోజు వరకు బూత్ వారీ బాధ్యతలపై పూర్తిస్థాయి సమన్వయం ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తూ, గ్రామాలవారీగా పార్టీ బలం, బలహీనతలను లోతుగా పరిశీలించి, అవసరమైనచోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనలు, ప్రచార పద్ధతులు, బూత్ నిర్వహణ, పోలింగ్ డే ప్లానింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణా పద్ధతులను అమలు చేయాల్సిన అవసరాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఒక్క గ్రామం కూడా పార్టీ ప్రభావం వెలుపల ఉండకూడదు. బూత్ కమిటీలను చురుకుగా, కార్యోన్ముఖంగా మార్చితే, కాంగ్రెస్ ఘన విజయం అనివార్యం అని ఎమ్మెల్యే జారె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశం అనంతరం మండలంలోని పలు ప్రాంతాల నుండి వివిధ పార్టీలకు చెందిన కొంతమంది కుటుంబాలు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తమ మద్దతును ప్రకటించారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆదరణ ఈ ఎన్నికల్లో పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం...

(మొదటి పేజీ తరువాయి... )

సంస్థ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని, కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను భద్రాద్రి జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని అన్నారు, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, దాంట్లో ఉన్న కఠినథరమైన సెక్షన్ ల గురించి వివరించారు, ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్యవివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష , జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు . చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు . డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్ చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు . జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తలు , అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు . షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు పిల్లలు ఎక్కువగా లవ్ అండ్ అట్రాక్షన్ కి గురవుతున్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు . . ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాల్వంచ ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాల, బాల్యవివాహాలు పై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం మెమొంటోలు అందజేశారు, ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న , పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్ ,యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూప , డీసీపీయూ యూనిట్, ఎయిడ్ సంస్థ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మౌనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట,నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన ముందుగా దమ్మపేటలోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. తరువాత గోళ్ళ వెంకటేశ్వర్లు గారి కుమారుడు, దిశా విలేకర్ గోపి కృష్ణయాదవ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే జంగాల సర్వేశ్వరరావు గారి కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఎస్.వి.ఆర్ సెల్ పాయింట్ సుబ్బారెడ్డి నూతన గృహ ప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాలన్నింటిలో మెచ్చా నాగేశ్వరరావుతో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, గాజుబోయిన ఏసుబాబు, పాకనాటి శ్రీను, తాళ్ళ వెంకటేశ్వరరావు, వరుకూటి గణేష్, పానుగంటి గణేష్ తదితర పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





# నేడు చెకుముకి సంబరాలు

- జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో కార్యక్రమం
- విద్యార్థులకు వ్రాత పరీక్షలు - క్విజ్ పోటీలు




**కొత్తగూడెం, నవంబర్ 27(ప్రజా జ్యోతి):**జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో చెకుముకి సంబరాలను 28 శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొత్తగూడెం బాబు క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా జన విజ్ఞాన వేదిక వారు నిర్వహిస్తున్నారు. ఈ జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు మండల స్థాయిలో గెలుపొందిన వారిని నాలుగు విభాగాలుగా కేటాయించి, మొదటి భాగం జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, రెండవ భాగం జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు మీడియం, మూడవ భాగం రెసిడెన్సి స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీయు ఇతర ఇంగ్లీష్ మీడియం స్కూలు, నాలుగో భాగం ప్రైవేట్ ఎయిడెడ్, రికగ్నేషన్ స్కూల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గా విభజించారు. పోటీలకు పాల్గొనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు చే గుర్తింపు పత్రం పెన్ నెంబర్, ఆధార్ కార్డుతో సైన్స్ టీచర్ లేదా తల్లిదండ్రులతో హాజరు కావాలి. ఉదయం 11 గంటలకు వ్రాతపరీక్ష.మధ్యాహ్నం 12:30కు పోటీలు.మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 వరకు భోజనం విరామం, మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు బహుమతుల పంపిణీ ఉంటుంది.ఈ బహుమతులు డీఈఓ, ఎంఈఓ సమక్షంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లతో ఇస్తామని జిల్లా జన విజ్ఞాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞావేదిక ఉపాధ్యక్షులు రామి శెట్టి వెంకటేశ్వర రావు, రాష్ట్ర బాధితులు ఏ. కస్తూరి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ తిరుపాలు, కె. వీరభద్రం, ఎం. మోహన్ రావు, డాక్టర్ బి చంద్రమౌళి పాల్గొన్నారు.

## మరోసారి మతసామ్రాస్యాన్ని చాటుకున్న ఫజల్ బక్షి

- అయ్యప్ప స్వాముల పడిపూజకు అల్పాహారం అందించనున్న ఫజల్ బక్షి
- ఫజల్ బక్షి నీ ప్రత్యేకంగా అభినందించిన అయ్యప్ప స్వాములు భక్త బృందం



**చంద్రుగొండ నవంబర్ 27 ప్రజా జ్యోతి** కులం మతం ఏదైనా మనమందరం ఒక్కటే అని మరోసారి మత సామరస్యాన్ని చాటుకున్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ,గురువారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో పొట్ట రాముస్వామి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, దిశా కమిటీ జిల్లా సభ్యులు బొర్రా సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లం కృష్ణయ్య, పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో జరగనున్న మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు అందరికీ అల్పాహారం, పూజకు కావలసిన సామాగ్రిని, తనవంతుగా అయ్యప్ప స్వాములకు అందజేశారు. దీంతో అయ్యప్ప స్వాములు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా సమ్మక్క సారక్క దేవాలయం, గ్రామంలో వినాయక చవితికి, తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం మతసామ్రాస్యాన్ని చాటి చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మడకం స్వామి మేడిద కృష్ణమాచారి, వీసం వెంకటేశ్వర్లు, కాక వెంకటేశ్వర్లు, పోడియం రాఘవయ్య, ఆంగోతు కృష్ణ, లక్య స్వామి, సురేష్, కొడెం ముత్యాలు, గణేష్, నవీన్, బబ్బులు, పాల్గొన్నారు.

## మృత్యురూపంలో దూసుకొచ్చిన లారీ... పాన్‌షాప్, బైకులు ధ్వంసం



**పాల్వంచ (టౌన్), నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ అదుపు కోల్పోయి వరుసగా ప్రమాదాలు సృష్టించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సమాచారం ప్రకారం కొత్తగూడెం నుంచి భద్రాచలం దిశగా వెళ్తున్న లారీ,పాల్వంచ వద్ద సుమారు మధ్యాహ్నం సమయంలో ముందు వెళ్తున్న మరొక లారీని ఢీకొట్టి అదుపుతప్పింది.అనంతరం లారీ పక్కనే ఉన్న పాన్‌షాప్ పైకి దూసుకెళ్లి అక్కడ పార్కింగ్ చేసిన బైకులను ఢీకొట్టి ధ్వంసం చేసింది.ఈ ప్రమాదంలో పాన్‌షాప్ ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిసింది. తీవ్రగాయాలతో లారీ డ్రైవర్‌ను స్థానికులు బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## రాజ్యాంగ నిర్మాతను అవమానించిన పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య



**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి)** రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన భద్రాచలం గ్రామపంచాయతీ అధికారిపై తక్షణం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ.... పంచాయతీ ఎన్నికల నియమావళి ప్రకారం భద్రాచలం గ్రామపంచాయతీ అధికారి తన సిబ్బందికి సూచనలు ఇవ్వడం వలనే అంబేద్కర్ విగ్రహాన్ని ముసుగు వేసి అవమానించడం చాలా దారుణం. రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడగడం ఎన్నికల నియమావళి కిందికి వస్తుంది కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ నాయకుడు కాదు అలాంటప్పుడు పంచాయతీ అధికారి అత్యుత్సాహంతో ఏ విధంగా అంబేద్కర్ విగ్రహానికి ముసుగులు తొడుగుతారని మేము ప్రశ్నిస్తున్నాం. అది కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలైన రోజునే ఈ విధం గా అవమానించడం దేశ ప్రజలందరినీ అవమానించడం గానే భావిస్తున్నాం. రాజకీయ నాయకులకు రాజ్యాంగ నిర్మాతకు తేడా తెలియని అధికారుల వలనే ఇటువంటి అవమానాలు జరుగుతున్నాయి. రాజ్యాంగం అమలైన రోజునే ఆ రాజ్యాంగ నిర్మాతకు ముసుగు తొడిగి అవమానించిన సంఘటనకు పూర్తి బాధ్యత పంచాయతీ అధికారిదే. తక్షణం జిల్లా కలెక్టర్ స్పందించి రాజ్యాంగం అమలైన రోజునే రాజ్యాంగ నిర్మాతను ముసుగుతో అవమానించిన పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించిన పంచాయతీ అధికారిపై ఉద్యమిస్తామని తెలియజేస్తున్నా అని అన్నారు.

## తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ప్రతిభ కనపరచిన విద్యార్థులు



**పినపాక,నవంబర్ 27(ప్రజాజ్యోతి ):**తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి పోటీలలో విజేతలుగా నిలిచారు. గురువారం పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో మండల స్థాయి జూనియర్ విభాగంలో 8వ తరగతి చెందిన సిహెచ్ లోహిత్ మొదటి బహుమతి గెలుపొందారు. సీనియర్స్ విభాగంలో 9వ తరగతికి చెందిన కే దిలీప్ మొదటి బహుమతి గెలుపొందారు. ఎడ్యుక్వెస్ట్ ఇంగ్లీష్‌టాకింగ్ జూనియర్ విభాగంలో ఎనిమిదవ తరగతికి చెందిన జి పల్లవి మొదటి బహుమతి గెలుపొందారు, సీనియర్ విభాగంలో పదవ తరగతి కి చెందిన పి కౌశిక్ మొదటి బహుమతి గెలుపొందారు. విజేతలకు ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## స్థానిక ఎన్నికలలో సత్తాచాటుదాం

- సిపిఐ మద్దతుదారుల ఘనవిజయానికి పార్టీ శ్రేణులు కృషిచేయాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు




**కొత్తగూడెం, నవంబర్ 27(ప్రజాజ్యోతి ):** జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు సిద్ధం కావాలని, సిపిఐ మద్దతుదారుల కు ఘన విజయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల బాధ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో గురువారం జరిగిన లక్ష్మీదేవిపల్లి మండల గ్రామపంచాయతి బాధ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టిసారించి ఇప్పటికే 80శాతం మేర పనులు పూర్తి చేశారని, మరికొన్ని పనులు నిర్మాణదశలో ఉన్నాయని, ఈ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలని సూచించారు. ప్రజలకు సేవలందించే అభ్యర్థులను ఎంపిక చేసి మద్దతు తెలపాలని, ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గుత్తుల సత్యనారాయణ, దార శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మంద నిర్మల, నూనావత్ గోవిందు, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రత మధ్య ప్రభుత్వ కార్యాలయాలు

- పట్టించుకునే వారెవరు..
- కుర్చీలకే పరిమితమైన విద్యానగర్ పంచాయతీ అధికారులు

**కొత్తగూడెం నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** జిల్లా కేంద్రం నడివోడున అపరిశుభ్రత కాన వస్తుంది. జిల్లా కోర్టు, ఆర్టీవో ఆఫీస్, సబ్ రిజిస్టర్ ఆఫీసు, ఎమ్మార్వో ఆఫీస్లు ఉన్నాయి. ఉన్నత అధికారులందరూ ఆ రోడ్డు మార్గానే వెళ్తూ ఉన్న, చెత్తా చెదారంతో నిండిపోయి, దుర్వాసన వెదజల్లుతూ ఉండడంతో, అటువైపు పాదాచారులు కూడా వెళ్లలేకున్నారు. కొత్తగూడెం సుందరీకరణలో మేము దీటుగా పని చేస్తున్నామన్ననే అధికారులకు అపరిశుభ్రతగా ఉన్న చెత్త కనపడటం లేదా అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీలోని రాంనగర్ ఏరియా పరిధిలో ఉన్న చెత్త, అటు పక్క మున్సిపాలిటీ ఇటుపక్క గ్రామపంచాయతీకి అనుసంధానంగా ఉండటం వల్ల ఎవరు ఆ చెత్తను శుభ్రం చేయడం లేదు. వాస్తవానికి గ్రామపంచాయతీకి సంబంధించిందిగా స్థానికులు చెబుతున్నారు. ఆ పరిసర ప్రాంతాలో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డు కానరాకుండా ఉన్నది. అధికారులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యమా అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పరిసరాలు శుభ్రపరచాలని స్థానికులు,ప్రజలు కోరుతున్నారు.





## కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఇన్చార్జిగా మురళి



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 27 – ప్రజాజ్యోతి:** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సత్తుపల్లిలో యూనియన్ బలోపేతానికి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి ఇన్చార్జిగా గాదే మురళీ కృష్ణను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి సంస్థ లాభాలలో మొదటి సంవత్సరం 5000 , రెండవ సంవత్సరం 5,500 రూపాయలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో నాయకులు క్రాంతి కుమార్, రామారావు, బాలాజీ,పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకటస్వామి , బాజీ , రవిశంకర్ , ఖాజా , చాంద్ , ఐ వి రెడ్డి , శ్రీధర్ , సురేష్, శ్రీనివాస్ , సందీప్ , దావూద్ , రాము , రాంబాబు , శ్రీధర్, అఫ్రోజ్, పాషా , రాజశేఖర్, కిరణ్ , గోపి , విజయ్ , శుభానీ,వీరబాబు, రాజేష్, ప్రసాద్, సత్యం, శుభానీ, శ్రీను లోకేష్, పవన్, వెంకటేశ్వరావు, రమేష్, ఇతర ముఖ్య నాయకులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ దర్శనానికి ప్రత్యేక బస్సు

- **ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక బస్సు**
- **కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**





**కొత్తగూడెం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకొనుటకై కొత్తగూడెం బస్టాండ్ నుండి మేడారానికి ప్రతి ఆదివారం ఉదయం 7 గంటలకి ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని కొత్తగూడెం డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ పరిసర ప్రాంత ప్రజలు సమ్మక్క సారలమ్మ దేవతలు దర్శించుకొనుటకు, ఈ నెల 30 ఆదివారం ఉదయం 7 గంటలకు కొత్తగూడెం బస్టాండ్ నుండి బయలుదేరి పాల్వంచ, మణుగూరు, ఏటూరు నాగారం, తాడ్వాయి మీదుగా మేడారమునకు ఉదయం 11:15 చేరుకుంటుందని తిరిగి 12:30 మేడారం లో బయలుదేరి, ఏటూరునాగారం, మణుగూరు మీదుగా కొత్తగూడెం వస్తుందని, టికెట్ ధర రూ.220/–,పిల్లలకు రూ. 110/–గా నిర్ణయించామని, ఈ అవకాశాన్ని భక్తులు,ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు

**భద్రాచలం టౌన్,నవంబర్ 27(ప్రజా జ్యోతి )** భద్రాచలంలో గురువారం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ జరిగినాయి.ఈ క్రికెట్ సెలక్షన్స్ లో రెండు జిల్లాల నుంచి 105 క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో భద్రాచలం కి చెందిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి ఏడుగురు క్రీడాకారులు ఎంపికవడం జరిగింది. అందులో పంజా క్రిష్ యాదవ్ అనే విద్యార్థి సైతం ఉన్నారు. క్రీడాకారులకు చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల తేజ శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు

- **పంచాయతీ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని సూచించిన కొత్వాల**



**పాల్వంచ,నవంబర్ 27(ప్రజా జ్యోతి )** :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తోందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండల పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం గురువారం స్థానిక అయ్యప్పనగర్‌లోని రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ,ఎకరాకు 12 వేల రూపాయల రైతు బరోసా,రైతు బీమా పథకం,మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు,సన్న ధాన్యం పై క్వింటాకు రూ.500 బోనస్ వంటి పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నదన్నారు. అలాగే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం,పొదుపు సంఘాలకు వడ్డీరహిత రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ,సబ్సిడీపై గ్యాస్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు పెద్ద ఉపశమనాన్ని ఇస్తున్నాయని చెప్పారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియను కూడా ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం,ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని సూచించారు.

**కాంగ్రెస్‌లో చేరిన పొదెం పూర్ణాచందర్ రావు:**

పాల్వంచ మండలం రెడ్డిగూడెం (ప్రభాత్‌నగర్) గ్రామానికి చెందిన పొదెం పూర్ణాచందర్ రావు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కొత్వాల శ్రీనివాసరావు,ఎర్రంశెట్టి ముత్తయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బరిపాటి వాసుదేవరావు,మాజీ జెడ్‌పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఆర్టీఏ సభ్యుడు బాదర్ల జోషి,పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం,నాయకులు అయిత గంగాధర్,దేవీలాల్,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతివర్ధన్,దార చిరంజీవి, లింగ్యా నాయక్, బ్రహ్మచారి,అరుణా రెడ్డి,డిష్ నాగేశ్వరరావు,స్క చాంద్ పాషా,వై. వెంకటేశ్వరరావు,ధర్మసోత్ ఉపేందర్, వాసం మంగయ్య,సామా జనార్ధనరెడ్డి,గంధం నరసింహారావు, భద్రా రెడ్డి,అజ్మీర జగదీష్,భూక్యా గిరి ప్రసాద్,బానోత్ గిరి,భావ్ సింగ్, స్క భాషా,మాలోత్ కోటి నాయక్, వాసు మల్ల సుందర్,బోశెట్టి సాంబయ్య, బండి ఉదయ్,కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ పనులను పర్యవేక్షించిన ఏరియా జీఎం



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 27 – ప్రజాజ్యోతి:** ఈ వార్షిక సంవత్సరం 2025–26 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది. అందులో భాగంగా గురువారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను , క్రీడాకారుల కొరకు ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులు ఎజిఎం(సివిల్ ) డిజిఎం (పర్సనల్ ) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ &ఎం ) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ & ఆర్గనైజర్స్ ఇతర అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను పర్యవేక్షించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ 28.11.2025 నుండి 30.11.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ లెవెల్ లో నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని, అలాగే కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వస్తున్న క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము, ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటులు జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ & ఆర్గనైజర్స్ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఎజిఎం(సివిల్ ) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్ ) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ &ఎం ) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ ఎంసి. పాస్నెట్, జాన్ వెస్లీ, సిహెచ్. అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ సిహెచ్ సాగర్, కే శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ ప్రేమ్ కుమార్, జి రాజశేఖర్, ఎస్.కె గులాం గౌస్, మహేష్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం 16వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రత్నం కవిత నామినేషన్



**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా భద్రాచలం పట్టణంలో 16వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రత్నం కవిత బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రత్నం కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎటువంటి తరతమ్యం లేకుండా అన్ని వర్గాల వారికి అందించారని, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం,పొదుపు సంఘాలకు వడ్డీరహిత రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ,సబ్సిడీపై గ్యాస్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు పెద్ద ఉపశమనాన్ని ఇస్తున్నాయని చెప్పారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియను కూడా ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు దృష్టిలో ఉంచుకొని 16 వార్డులో ఉన్న ఓటర్లందరూప్రతి ఒకరు తమ ఓటు హక్కు వినియోగించుకొని అత్యధిక మెజార్టీతో తనని గెలిపించాలని కోరుకున్నారు.

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భద్రాచలం టౌన్, నవంబర్ 27(ప్రజాజ్యోతి )** భద్రాచలంలోని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. ఎస్.వి. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ క్లబ్ తరపున సేవా కార్యక్రమాలు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర సమీక్ష చేసి, క్లబ్ సేవా భావాన్ని అభినందించారు. అనంతరం జరిగిన రక్తదాన శిబిరంలో రోటరీ సభ్యులతో పాటు పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు వి.వరలక్ష్మి, కార్యదర్శి పి.బాలశ్రీ కృష్ణ, మహేంద్ర, కోశాధికారి పి.హరి ప్రసన్న ప్రెసిడెంట్ ఎలెక్ట్ షేక్ అజీమ్ పాల్గొన్నారు.



# గిరిజన లంబాడి సంఘాల జెఏసి సభ్యుల ఎన్నిక

- జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగ బాయ్,అధికార ప్రతినిధి భూక్యా రవి రాథోడ్



**టేకులపల్లి,నవంబర్27,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్లో లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జుంకీలాల్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షులుగా గంగా బాయ్,అధికార ప్రతినిధి గా భూక్యా రవి రాథోడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో జే ఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా బోడ గంగా బాయ్, భూక్యా రవి రాథోడ్ ల నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా బోడ గంగబాయ్, భూక్యా రవి రాథోడ్ లు మాట్లాడుతూ జిల్లా స్థాయి లో లంబాడిపై జరుగుతున్న అన్యాయలను 1/70 ఏజెన్సీ చట్టాలను పక్కట్ బందీగా తిరిగి పొందే విధంగా కృషి చేసి లంబాడి జాతి సమాజాభివృద్ధి కోసం కమిటీ కార్యాచరణను మరింత బలపరిచేందుకు నూతన జిల్లా అధ్యక్షులు గంగబాయ్,అధికార ప్రతినిధి గా కృషి చేస్తామని తెలిపారు. మాపై నమ్మకముతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని బంజారాజాతి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్య పరిష్కారం అయ్యే ది శగా ఉద్యమాలను నిర్వహిస్తాను ని యమించిన చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,సెక్రటరీ జనరల్ గా బానోత్ రమేష్ నాయక్ లము బాధ్యతాయుతంగా నడుచుకుంటామని అదేవిధంగా కమిటి సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎల్ ఎస్,జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ లావుడియా ప్రసాద్ నాయ క్, వెంకటేష్ నాయక్, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి వంకుడోత్ హతిరం నాయక్, దేవిలాల్ నాయక్, లాలు నాయక్, జాయిన్ సెక్రెటరీ బా నోత్ శ్రీనివాస్ నాయక్, మంగీలాల్ నాయక్,లావూరి శ్రీనివాస్ నాయక్, శీను నాయక్, వెంకట్ నాయక్,జేఏసీ నాయకులు పుణ్య నాయక్ పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో ఘనంగా శ్రీ శ్రీ బాలా బాపూ ఆలయం 14 వ వార్షికోత్సవం



**టేకులపల్లి,నవంబర్27, ప్రజాజ్యోతి:** మండలంలోని మంగ్యతండా సాయమ్మ చెరువు వద్ద స్వయం భూహుగా వెలిసిన బాల భ్రమ్మచారి శ్రీ శ్రీ శ్రీ బాలబాపు ఆలయం 14 వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా మేళా తాళాలతొ డప్పు వాయిద్యా లతో అంగర వైభవంగా భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి స్వామివారికి ఆలయ చైర్మన్ వి. హాతీరామ్,పార్వతి నాయక్ నైవేద్యం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం నకు బూడియా బాబా సదువులు సక్రం సాదు రాజు సాదు హాజరై పూజా కార్యక్రమం వి.హత్తిరామ్ నాయక్ తో భోగ్ పూజా జరిపించారు. కోరిన కోరికలు తీర్చే బాల బాపూ బంజారా సమాజానికి బందువులకు ఎప్పుడు తోడుగా ఉంటదని పిల్లలు కానీ తల్లులకు పిల్లలను ఇచ్చి బంజరులకు తోడు నీడ గా స్వామి వారు ఉన్నారని తెలియజేసారు అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ను హాతీరామ్ నాయక్ కుటుంబ సభ్యులు ప్రారంభించారు. పాండురంగపు రం మాజీ సర్పంచ్ అన్నదానని చిల్లర సామానులు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిజీటీ టిఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్, కేటీపీస్ డి ఇ బానోత్ హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ సాములు నాయక్, జె ఏ సి నాయకులు బోడ లాలు నాయక్, రమేష్‌నాయక్, ప్రసాద్ నాయక్, వెంకట్ నాయక్,ఫి ఆర్ టి యు జిల్లా నాయకులు రవీందర్, వి, రమేష్ బాబు,బి.శంకర్, మోతిలాల్, పుణ్య నాయక్, తండా నాయకులు రత్న నాయక్, జంకిలాల్ నాయక్, పూల్సింగ్ నాయక్,బాలాజీ నాయక్, తండా నాయకులు బంధువులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు ముందు తప్పనిసరిగా పరిశీలించాల్సిన అంశాలు

- పాల్వంచ ఎంపీడీవో-విజయభాస్కర్ రెడ్డి.




**పాల్వంచ(టౌన్),నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియలో అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాల్సిన పలు నిబంధనలు ఉన్నాయని ఎన్నికల అధికారులు సూచించారు.నామినేషన్ పత్రం దాఖలు చేసే ముందు అభ్యర్థులు క్రింది అంశాలను ఖచ్చితంగా పరిశీలించాలని తెలిపారు.మొదటిగా,అభ్యర్థి వయస్సు 21 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. సంబంధిత ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేయబడిన ఓటరుగా అభ్యర్థి తప్పనిసరిగా ఉండాలి.ఎస్సీ/ఎస్టీ/బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు తమ జాతి ధృవీకరణ పత్రాన్ని జతచేయడం అవసరం.అభ్యర్థులు నిర్దేశించిన భద్రతా నగదు చెల్లించాలి.అలాగే నేరచరిత్ర,చరిత్ర, స్థిరాస్తులు, విద్యార్హతల వివరాలతో కూడిన ప్రమాణ పత్రం (అఫిడవిట్ )రెండు సాక్షుల సంతకాలతో సమర్పించాలి.ఎన్నికల వ్యయాలను నిర్దేశిత విధంగా నమోదు చేస్తానని అభ్యర్థి ప్రకటన అందించాలి. తాము పోటీ చేస్తున్న హోదాకు సంబంధించిన ప్రాంతంలో ఓటరు మాత్రమే ప్రతిపాదకుడుగా ఉండాలి. నామినేషన్ పత్రంలోని ప్రతి భాగంలో అవసరమైన సంతకాలు తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టంచేశారు.భాగం–1లో ప్రతిపాదకుడి సంతకం.భాగం–2లో అభ్యర్థి సంతకం.భాగం–3లో కూడా అభ్యర్థి సంతకం.భాగం–4లో ఎన్నికల అధికారిని (రిటర్నింగ్ అధికారి) సంతకం. భాగం–5లో తిరస్కరణ కారణాలపై ఎన్నికల అధికారి సంతకం.భాగం–6లో రశీదు భాగంలో కూడా ఎన్నికల అధికారి సంతకం.అఫిడవిట్ లో ఇద్దరు సాక్షుల సంతకాలు మరియు అభ్యర్థి సంతకం తప్పనిసరిగా ఉండాలి.ఎన్నికల వ్యయ ప్రకటనపై కూడా అభ్యర్థి సంతకం అవసరం.

**నామినేషన్ పత్రంతో జత పరచాల్సిన పత్రాలు:** 1.ఫారం–3, 2.స్వీయ ప్రకటన (అఫిడవిట్ ),3. అనుబంధం–5, 4. భద్రతా నగదు ,5. గ్రామపంచాయతీ నుండి 'బకాయిలేదు' ధృవీకరణ పత్రం, 6. బ్యాంక్ ఖాతా ప్రతిలిపి , 7. ఆధార్ కార్డు, 8. జాతి ధృవీకరణ పత్రం.

## ఎన్నికల నగారా మోగింది... ఎన్నికల యుద్ధానికి సిద్ధం కండి

- టేకులపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడో విడతగా నిర్వహణ

**టేకులపల్లి,నవంబర్27,ప్రజాజ్యోతి:** మండలంలోని పలు గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు టేకులపల్లి మండలంలో మూడో విడతగా నిర్వహించడం జరుగుతుందిఅని ముందస్తుగా మండలంలోని మొక్కంపాడు,ఆర్ సి పేట, బోడు,గ్రామాల్లో సమావేశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి.అభ్యర్థులను గ్రామ ప్రజల,స్థానిక కార్యకర్తలు,నాయకుల సమక్షంలో ఎంపిక చేయడం జరుగుతుంది.అభివృద్ధి, సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందడు గులు వేస్తుంది.ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు,రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇలా మారన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది. దొరల అహంకార పాలన నుండి విముక్తి చెంది ప్రజా పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న రేవంత్ అన్న పాలనకు అందరూ అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27, ప్రజా జ్యోతి** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో దివ్యాంగుల ఆటల పోటీలు నవంబర్ 29 శనివారం న ప్రగతి మైదానం, బూడిద గడ్డ కొత్త గూడెం నందు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత గురువారం తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీలలో జూనియర్ కేటగిరి 18 సంవత్సరాల లోపు, సీనియర్ కేటగిరి 18 నుంచి 54 సంవత్సరాల లోపు వారు అర్హుల నీ, కేటగిరి(బాలలు/బాలికలు, పురుషులు/మహిళలు) వారిగా అంధులకు – షార్ట్ పుట్, రన్నింగ్, చెస్. బధిరులకు – షాట్ పుట్, జావేలిన్ త్రో, రన్నింగ్. శారీరక దివ్యాంగులకు – షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారం. ఇంటలెక్చువల్ డిసేబులిటీ – షార్ట్ పుట్, రన్నింగ్ క్రీడలు నిర్వహించబడతాయన్నారు, ఈ క్రీడలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి దివ్యాంగుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ప్రత్యేక స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణనిచ్చి, రాష్ట్ర, జాతీయ , అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు, కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన దివ్యాంగ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా కోరారు, ఇతర వివరాలకు 6301981960, 8331006010 సంప్రదించాలని కోరారు.

## నాలుగు మావోయిస్టు స్మారక చిహ్నాల కూల్చివేత



**చర్ల, నవంబర్ 27 (ప్రజా జ్యోతి ) :** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం బాసగుడ పోలీస్ స్టేషన్ అడవుల్లో నిర్మించిన నాలుగు మావోయిస్టు స్మారక చిహ్నాలు భద్రతాబలగాలు కూల్చివేసారు. బీజాపూర్ జిల్లాలోని బాసగుడ పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా దళాలు గురువారం ఒక ముఖ్యమైన ఆపరేషన్ నిర్వహించాయి. గుట్టుం గ్రామ అడవుల్లో మావోయిస్టులు నిర్మించిన మూడు మావోయిస్టు స్మారక చిహ్నాలను భద్రతా దళాలు కూల్చివేశాయి. అదే క్రమంలో, నెంద్ర గ్రామ అడవిలో ఉన్న ఒక మావోయిస్టు స్మారక చిహ్నాలను కూడా కూల్చివేశారు. ఈ స్మారక చిహ్నాలను మావోయిస్టులు తమ సంస్థ యొక్క ఆలోచనలను ప్రచారం చేయడానికి గ్రామస్తులలో భయానక వాతావరణాన్ని సృష్టించడానికి నిర్మించారు అని తద్వారా గ్రామస్తులలో భయానక వాతావరణం ఏర్పడుతుంది అని పోలీసులు భద్రతా దళాల చురుగ్గా వ్యవహరించడం వల్ల ఇటువంటి అక్రమ ప్రజా వ్యతిరేక నిర్మాణాలు నిరంతరం కూల్చివేయబడుతున్నాయి అని అధికారులు తెలియచేసారు.

## ఐఈడి పేలి మహిళా జవాన్ కి గాయాలు



**చర్ల, నవంబర్ 27:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రమైన సుక్మా జిల్లాలో గురువారం డిఆర్‌జి/జిల్లా దళ బృందం సుక్మా జిల్లాలో కొత్తగా స్థాపించబడిన క్యాంప్ గోగుండా (కేరళపాల్ పోలీస్ స్టేషన్) నుండి క్యాంప్ గోగుండా వ్యాలీ లొకేషన్ అవుట్‌పోస్ట్ వద్ద ఔటర్ కార్డన్ సెక్యూరిటీ డ్యూటీ కోసం బయలుదేరింది. ఈ సమయంలో సుమారు మధ్యాహ్నం 13:00 గంటలకు, మహిళా కానిస్టేబుల్ ముచకి దుర్గాకు ప్రెజర్ ఐఇడి పేలుడు తగిలి గాయపడ్డారు. మహిళా కానిస్టేబుల్ ఎడమ పాదం బొటనవేలికి గాయం అయింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి స్థిరంగా ఉంది ఆమె ప్రమాదం నుండి బయటపడింది.మెరుగైన చికిత్స కోసం రాయపూర్ ఆసుపత్రికి తరలిస్తున్నారని సమాచారం .పోలీస్ సూపరిండెంట్ కిరణ్ చవాన్ ఈ సంఘటనను ధృవీకరించారు .

## విజేతలకు ప్రశంస పత్రాలు అందజేసిన జి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్



**టేకులపల్లి,నవంబర్27,ప్రజాజ్యోతి:** ఇంగ్లీష్‌లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్టిఏ) తరపున మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలు,ఎడ్యుక్వెస్ట్ టాక్(ఉపన్యాస) పోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి యందు నిర్వహించడం జరిగినది. టేకులపల్లి మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ఇంగ్లీషు ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది.టేకులపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఎం. శ్రీనివాస్ సీల్డ్ కవర్ లోని ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.ఇంగ్లీషు ఒలింపియాడ్ రాత పరీక్షల లో మొదటి స్థానం సీనియర్లో ఎం.తేజశ్వి, ఎస్ హర్షిత ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి నుంచి, ద్వితీయ స్థానంలో వి.హర్షిత జడ్పీహెచ్ఎస్ సులానగర్ గెలుపొందారు. జూనియర్లో ఉన్నత పాఠశాల టేకులపల్లి నుంచిఎం.డి. జు నేద్ మొదటి స్థానం,కె.షణ్ముఖి,రెండవ స్థానం గెలుపొందారు. ఎడ్యుక్వెస్ట్ ఉపన్యాస పోటీలలో సీనియర్స్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి నుండి ఎస్. డి. ఆయేషా మొదటి స్థానం, జెడ్ పి హెచ్ ఎస్ ముత్యాలంపాడు నుండి రేఖ శ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు. జూనియర్స్ లో మొదటి స్థానం ఉన్నత పాఠశాల టేకులపల్లి నుండి షణ్ముఖి మొదటి స్థానం, ఉన్నత పాఠశాల బేతంపూడి నుండి నేహా రెండవ స్థానాన్ని సాధించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ ఎల్ టి ఏ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మండల కన్వీనర్ సైదులు, రవీందర్,సీతా రాములు,ప్రశాంతి,సుజాత,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగా పూర్తి చేసుకోండి

- **హౌసింగ్ పీడీ.**




**గుండాల ప్రజా జ్యోతి. 27.** ఇందిరమ్మ ఇల్లు త్వరితగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం రవీంద్రనాథ్ అన్నారు గురువారం గుండాల మండలంలోని మామ కన్ను ముత్తాపురం లింగగూడెం గ్రామపంచాయతీ లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు ఆయా గ్రామాలలో లబ్ధిదారులతో మాట్లాడారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు ఇబ్బందులను అధిగమించడంతోపాటు త్వరితగా పూర్తి చేసుకోవాలని కోరారు ఇందిరమ్మ గృహాలు విడుదలవారీగా నిర్మించుకుంటే బిల్లులు వెంటనే ఇప్పిస్తామని త్వరితగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులు పనులను వేగవంతం చేసుకోవాలన్నారు నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ళనునిర్మించుకోవాలని లబ్ధిదారులను కోరారు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇసుక తో ఇబ్బంది జరుగుతుందని ఇసుక లేక నిర్మాణాలు ఆగిపోతున్నాయని ప్రాజెక్ట్ డైరెక్టర్ కు తెలియజేయగా స్థానిక తాసిల్దార్ కు విషయాన్ని ఫోన్ ద్వారా తెలియజేసి ఇసుక సమస్య పరిష్కరించాలని కోరారు ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంట ఎంపీడీవో బాలరాజు హౌసింగ్ ఏఈ ఎం రాజేష్ ఉన్నారు.

## ఈసాల శ్రీకాంత్ మృతదేహానికి నివాలు



**జూలూరుపాడు నవంబర్ 27 ప్రజా జ్యోతి** జూలూరుపాడు మండలం శంభూనిగూడెం గ్రామానికి చెందిన ఈసాల శ్రీకాంత్ హార్ట్ స్ట్రోక్ తో మరణించడం తో స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు విషయం తెలుసుకొని వారి స్వగృహమైన శంభూనిగూడెం గ్రామానికి వెళ్లి శ్రీకాంత్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రాగాడ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యదలపల్లి వీరభద్రం, మాజీ ఎంపీటీసీ ఈసల వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన






**ఇల్లందు, నవంబర్ 27, ప్రజాజ్యోతి :**పట్టణంలోని 7వ వార్డు శ్రీ కృష్ణభజన మందిరంలో గురువారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన చేశారు. ప్రాతఃకాలం నుండే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు, యంత్ర పూజ, పంచామృతాలతో గరుకు స్థంభానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిమయ వాతావరణంలో మహిళలు సౌందర్యలహరి పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అదేవిదంగా బీదలకు సీతకాలాన్ని పురస్కరించుకొని రగ్గులు, ఒకరికి ఒక నెల నిత్యావసర వస్తువుల పంపిణి, మరొకరికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వీ-106ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ గొల్ల రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు దివాకర్ గుప్తా, ఐఈసి ఆఫీసర్ చిదిరాల లింగయ్య, ఐపీసీ ఆఫీసర్లు అర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని జనార్ధన్, రీజియన్ చైర్పర్సన్ శీమకుర్తి రాజమనోహర్, జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్, పర్మినెంట్ ప్రాజెక్ట్ ఇంచార్జి జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, చంద్రుపట్ల రోశయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, దొడ్డ రాజు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ సభ్యులు కొత్తగుండ్ల భాస్కర్, గందే సురేష్, రామిడి శంకర్, చారుగుండ్ల జగ్గయ్య, బోనగిరి రమేష్, కొత్తూరు రామారావు, గ్రంథసిరి నరేందర్, కొత్త కొండ కుమార్, బోనగిరి కల్పన, కటకం అలేఖ్య, మహిళలు పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మానె రామకృష్ణ

- **పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**
- **ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా**



**భద్రాచలం టౌన్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** భద్రాచలం మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మానె రామకృష్ణ గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ముందు గా అంబేద్కర్ సెంటర్లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎంపీడీవో కార్యాలయంకు చేరుకొని నామినేషన్ దరఖాస్తును అధికారులకు అందజేశారు. భద్రాచలం మే జరు గ్రామ పంచాయతీలో మొత్తం 20 వార్డులుండగా సర్పంచ్ స్థానం ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయ్యింది. దీంతో నామినేషన్ దాఖలు చేసిన మానె రామకృష్ణ తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు ప్రబోద్ కుమార్, ఆకోజు సునీల్, మాజీ జడ్పీటీసీ గుండు శరత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా**

**మానే రామకృష్ణ వెల్లడి ...**నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మానే రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తే భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భద్రాచల రామ క్షేత్రంకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు. పట్టణంలో ఉన్న 20 వార్డులలో రహదారుల, డ్రైన్ల సమస్యలను పరిష్కరించి వీధి వీధిలో విద్యుత్ వెలుగులను నింపుతానన్నారు. పారిశుధ్ధ్య సమస్యను పరిష్కరించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. పట్టణ బ్యూటిఫికేషన్ లో భాగంగా మరిన్ని పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణన్ని నెలకొల్పుతామన్నారు. గిరిజన,గిరిజనేతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణంలో పట్టణాన్ని నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని, వరదల సమయంలో స్లీసులు లీక్ కాకుండా పటిష్ట చర్యలకు మాస్టర్ ప్లాన్ చేస్తామని వెల్లడించారు. విద్య, వైద్య, విద్యుత్తు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. అదేవిధంగా యువతకు క్రీడ అభివృద్ధికి చేయూతనిస్తానన్నారు. నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వారి ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు చర్యలు తీసుకుంటానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెంపుల్ సిటీ అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు.

## పనులను పర్యవేక్షించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్




**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 27 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఏరియాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కో ల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు శుక్రవారం నుండి ఆదివారం వరకు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు జరగనున్నాయి. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు గ్రౌండ్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాలో జరుగుతున్న సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, క్రీడాకారులు, మరియు ఏరియాలో ఉన్న ప్రజలు ఉత్సాహంగా కుటుంబ సమేతంగా కబడ్డీ పోటీలను తిలకించవలసిందిగా కోరడమైనది. కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు కొత్తగూడెం ఏరియాలో నిర్వహించడం పట్ల క్రీడాకారులు, ఉద్యోగులు నాయకులు, కార్యకర్తల, హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం ఏరియా ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా ఈ యొక్క కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలను తిలకించాల్సిందిగా అందర్నీ కోరడమైనది, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారులు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భీముడు, జనరల్ కెప్టెన్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎం.కొమురయ్య, గులాం గౌస్, క్రీడాకారులు, నాయకులు కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన నేతలు



**ఇల్లందు, నవంబర్ 27, ప్రజాజ్యోతి:** డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్నను గురువారం ఐఎన్టీయూసీ సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహబూబ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శా లువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమామ్, ఎల్. కృష్ణ, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం: డి.ఎస్.పి చంద్రబాను




**గుండాల ప్రజా జ్యోతి 27.** ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని ఇల్లెందు డిఎస్పి ఎం చంద్ర బాను అన్నారు గురువారం గుండాల మండలంలో పోలింగ్ జరిగే గ్రామాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు అనుమతి లేకుండా ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించరాదని ఎన్నికల కొడుకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు నిషేధిత వస్తువుల రవాణాపై నిఘ ఉంటుందని అన్నారు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన ఇతర వ్యక్తుల మనోభావాలు కించపరిచేలా పోస్ట్ చేసిన కఠిన చర్యలు తప్పమన్నారు సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చినందున రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు నియమ నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమాలని పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మండల ప్రజలు రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు శాంతి భద్రతకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు అనుమానస్పద కార్యకలాపాలపై పోలీసులనిగా ఉంటుందని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు ప్రజలకు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కంటబడిన పోలీసులకు తెలపాలని కోరారు ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలలో ప్రత్యేకమైన భద్రత చర్యలు తీసుకుంటామన్నారు గత ఎన్నికలలో కేసులలో ఉన్న నేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేస్తామన్నారు సోషల్ మీడి యా పై ప్రత్యేక నిఘా ఉంటుందని తప్పుడు సమాచారం రెచ్చగొట్టే విధంగా రూమర్స్ వస్తే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు నగ దు మద్యం బహుమతులు పంపిణీ చే యడం చట్టవిరుద్ధమని ఎన్నికల సమయంలో పోలీసులకు సహకరించి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కో రారు డి.ఎస్.పి వెంట గుండాల సీఐ ఎల్ రవీందర్ ఎస్సై సైదా రాహుఫ్ ఉన్నారు

## జిల్లా స్థాయిలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ లో మోరంపల్లి బంజర విద్యార్థికి ప్రథమ స్థానం

- **కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**



**బూర్గంపహాడ్,నవంబర్ 27(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన 52వ రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ 2024–25 పోటీల్లో మండలంలోని మోరంపల్లి బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి ఇట్టి.వర్షిత్ రూపొందించిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించాడు.ఈ సందర్భంగా గురువారం విద్యార్థి వర్షిత్ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నాడు.విద్యార్థి సాధించిన ఈ ఘన విజయాన్ని జిల్లా విద్యా అధికారి నాగలక్ష్మి, డీఎస్ఓ సంపత్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్టును మార్గనిర్దేశం చేసిన సైన్స్ ఉపాధ్యాయులను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు అభినందనలు తెలియజేశారు.ఈ విజయం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచడమే కాక, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్స్ లీలా, ఉమా దేవి, రాంప్రసాద్ శైలజ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల సమీక్ష

- **ఎన్నికల నియమావళి అమలు – నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఐ, ఎస్ఐ**



**దమ్మపేట,నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** దమ్మపేట మండల పరిధిలో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన 10 సర్పం చ్ , వార్డు సభ్యుల నామినేషన్ సెంటర్లను గురువారం అశ్వరావుపేట సీఐ నాగరాజు , దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి సంయుక్తంగా సందర్శించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో భద్రతా పరిస్థితులు, బందోబస్తు ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ సంబంధిత విధులను పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వెలువడినందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉందని, అందరు రాజకీయ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు , ప్రజలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని వారు కోరారు. నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు పోలీసులు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ఎల్టా వారి ఆధ్వర్యంలో ఆంగ్ల భాష పరిజ్ఞాన అభివృద్ధి



**జూలూరుపాడు,నవంబర్ 27 ప్రజా జ్యోతి** జూలూరుపాడు మండల కేంద్రంలోని హైస్కూల్ నందు (ELTA) ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంగ్ల భాష యొక్క పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచాలని మండల స్థాయి ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ వారు ఆంగ్ల భాషలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు ఈరోజు నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీల్లో సీనియర్ విభాగంలో కాకర్ల హై స్కూల్ ప్రథమ స్థానం –రోహిత , జూనియర్ , వ్యాసరచన విభాగంలో జూలూరుపాడు హై స్కూల్ –నంద్రు విశ్వ సన్నిద్ , ఆంగ్లంలో ఉపన్యాసం సీనియర్ విభాగంలో పాపకొల్లు హై స్కూల్ –బి ప్రసన్న జూనియర్ ఆంగ్లభాష ఉపన్యాసం విభాగంలలో కాకర్ల హై స్కూల్ –ఎం బిందు మొదటి బహుమతి సాధించడం జరిగింది .మండల స్థాయిలో సీనియర్ జూనియర్ విభాగాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయికి అర్హత సాధిస్తారు అని మండల ఆంగ్ల భాష టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ కాల్వ రవికుమార్, కో కన్వీనర్ నంద్రు గురుమూర్తి, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి ఆంగ్ల సబ్జెక్ట్ ని బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయులు ఎస్.కె కాజా మియా, టి సాల్మన్ రాజ్, సీతారామరాజు, బి సునీత, డి శంకర్, భవాని , అదేవిధంగాస్థానిక పాఠశాల ఉపాధ్యాయిని ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల యొక్క పరిజ్ఞానాన్ని మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం గావించారు.

## నాలుగు సర్పాలను అడవిలో వదిలిన ప్రాణధార ట్రస్ట్





**కొత్తగూడెం, నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్, రెస్క్యూ సభ్యుడు శ్రీకాంత్ కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి సర్పాలు చేరిన సమాచారంతో వెళ్లి సురక్షితంగా వాటిని అదుపులోకి తీసుకొని జనాలకు అవగాహన కల్పించిన అనంతరం గురువారం నాలుగు సర్పాలను దట్టమైన అటవీ ప్రాంతంలో విడుదల చేశారు. మనుషులకు సర్పాలకు రెండు విధాలుగా మేలు చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు, ఎలుకలు, పందికొక్కులు పందులు కుక్కలు వలె పాములు ఎలాంటి వ్యాధికారకాలు కావని ఇళ్ల లోపలకి చేరకుండా తలుపులు కిటికీకు జాలి అమర్చుకుంటే సమస్య ఉండదని, సర్పాలు ప్రకృతిలో భాగమేనని వాతావరణంలో మార్పులు ఆహారం కోసమే సర్పాలు బయటకు వస్తాయని సంతోష్ వివరించారు.

## దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్**



**దమ్మపేట,నవంబర్ 27 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక మలుపుతిప్పిన రోజు అయిన నవంబర్ 29న నిర్వహించే "దీక్ష దివస్" కార్యక్రమాన్ని ప్రతి పార్టీ కార్యకర్త పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పిలుపునిచ్చారు.తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో... అన్న నినాదంతో ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి 2009 నవంబర్ 29న ఉద్యమ నాయకుడు శ్రీ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. రాష్ట్ర ప్రజల ఆవేదన, కేసీఆర్ దీక్షతో ఏర్పడిన రాష్ట్రవ్యాప్త ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లు అధికారిక ప్రకటన చేసిన అనంతరం కేసీఆర్ తన 11 రోజుల దీక్షను విరమించిన విషయం తెలిసిందే.ఈ మహత్తర పోరాటాన్ని స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు దారితీసిన ఈ చారిత్రాత్మక దీక్షను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం నవంబర్ 29ను 'దీక్ష దివస్'గా జరపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు ఈ నెల 29న కొత్తగూడెం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సభకు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో పాటు మండలంలోని అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు భారీగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## మందలపల్లిలో వివాహ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి తుమ్మల



**దమ్మపేట, నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** దమ్మపేట మం డల పరిధిలోని మందలపల్లి గ్రామంలో అడపా రాంబాబు తమ్ముడు, స్వర్గీయ అడపా నా గబాబు కుమారుని వివాహం బుధవారం జరిగిన సందర్భంగా, గురువారం మధ్యా హ్నం నిర్వహించిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.ఈ వేడుకలో పాల్గొన్న మంత్రి తుమ్మ ల నూతన వధూవరులను ఆశీర్వదించి, దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి తుమ్మల వెంట దమ్మపేట సీనియర్ నాయకులు ఆలపాటి ప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, నాగప్రసాద్, అచ్యుతరావు, బండి భాస్కర్, అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ టీం మేనేజర్స్ లతో పరిచయ కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 27 – ప్రజాజ్యోతి:** ఈ వార్షిక సంవత్సరం 2025–26 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆధ్వర్యంలో జిఎం (పర్సనల్ ) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ తో కలిసి కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనుటకు వచ్చిన టీం మేనేజర్స్ లతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకున్నారు అనంతరం వారితో క్రీడా స్ఫూర్తితో కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనాలని తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడలను ఆడాలని తెలియజేశారు క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా టీం మేనేజర్స్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు జిఎం (పర్సనల్ ) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఎజిఎం(సివిల్ ) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్ ) జీవి మోహన్ రావు, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ ఎంసి. పాస్నెట్ , జాన్ వెస్లీ, సిహెచ్. అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

